ఆలమూరు ఎస్ఐగా నరేష్ బాధ్యతల స్వీకరణ

జి. నరేష్, ఎస్ఐ

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక పిఎస్‌కు నూతన ఎస్ఐగా జి.నరేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం క్రైమ్‌లో ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ గతంలో ఆత్రేయపురం, రాయవరం మండలాల ఎస్ఐగా పనిచేసినట్లు తెలిపారు. లా అండ్ ఆర్డర్ రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రింది స్థాయి సిబ్బంది సహాయ సహకారాలతో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి, శాంతి భద్రతలను కాపాడుతానని పేర్కొన్నారు. దీంతో మండల పరిధి ప్రముఖులు ప్రజా ప్రతినిధులు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతవరకు పనిచేసిన ఎస్ఐ ఎం.అశోక్ విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ దాతలు, ప్రజలు భాగస్వామ్యం తో సమాజంలోని పేదరిక ని ర్మూలన లక్ష్యంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సచివాలయ సంక్షేమ, డిజిటల్ సహాయకులతో సమావేశం నిర్వహించారు పి4 కార్యక్రమం విధి విధానాలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మందిని అట్టడుగును ఉన్న 20 శాతం మంది పేదలకు దత్తత తీసుకునే వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలన్నదే పథక ఆశయమన్నారు. పి4 అనగా సంపన్న కుటుంబాలను (మార్గదర్శకులు) ఆర్థిక ంగా వెనుకబడిన కుటుంబాలతో (బంగారు కుటుంబం)తో అనుసంధానం చేయాలన్నారు బం గారు కుటుంబాన్ని దత్తత తీసుకుని వారి అవసరానికి నిధులు సమకూర్చాలన్నారు ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకం, ఆర్థిక సహాయం అందించి వారిని స్వయం సమృద్ధి వైపు నడిపించి విద్య, ఉపాధి, ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. అవసరానికి నిధులు సమకూరుస్తూ దీర్ఘకా లిక నిబద్ధత లేకుండా వ్యక్తిగత కుటుంబ గ్రామస్థాయిలో నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకే సారి ఆర్థిక సహాయం అందిం చడం పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం గ్రామంలో మౌలిక సదుపా యాలు మెరుగుపరచడం వంటివి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబాల సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత శాసనసభ్యుల సమన్వయంతో మార్గదర్శులను గుర్తిస్తూ నిర్దేశిత ప్రొఫార్మాలో జాబితాను నాలుగు రోజుల్లో సమర్పిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ దేవర కొండ అఖిల, సిపిఒ మురళీ కృష్ణ, నియోజవర్గ ప్రత్యేక అధికారులు గ్రామ సచివాలయ సంక్షేమ డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలు, జూనియర్ కళాశాలలన్నిటిలో ఈ నెల 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి అన్ని పాఠశాలల ప్రిన్సిపల్, ఎంఇఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా తల్లి దండ్రులు ఉపాధ్యాయుల సమావేశ నిర్వహణ విధివిధానాలను వివరించి సన్నద్ధత చర్యల పట్ల ఆరా తీశారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1595 ప్రభుత్వ ,555 ప్రయివేట్ పాఠశా లలు వెరసి మొత్తం 2150 పాఠశాలన్నిటిలో మరియు సుమా రుగా100 జూనియర్ కళాశాలల ప్రభుత్వ, ప్రవేట్ యాజమాన్య కళాశాలల భాగస్వామ్యంతో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమా లను ప్రభుత్వ నిర్ధేశాల కనుగుణంగా ఈనెల 10న ప్రభుత్వ ప్రో టోకాల్ ప్రకారం ఎటువంటి ఉల్లం ఘనలకు తావు లేకుండా నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి. నిషాంతి, డిఇఒ సలీం బాషా, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని శిరోముండనం బాధితుల వినతి

1996లో డిసెంబర్ 29న రామచంద్రపురం నియోజకవర్గ వెంకటాయపాలెంలో సంచలనం సృష్టించిన శిరో ముండనం కేసు సంబంధించిన బాధితులు సోమవారం కలెక్టరేట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కేసులో నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినప్పటికీ తమకు రావలసిన నష్టపరిహారం ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందలేదని, ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు ఇస్తామని అప్పట్లో ప్రకటించినప్పటికీ నేటికీ బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. 25 ఏళ్లుగా కోర్టులకు తిరుగుతు న్నామని టిఎ, డిఎలు ఇవ్వమని ఎన్నోసార్లు అధికారులకు అర్జీలు పెట్టామని నేటి వరకు తమకు న్యాయం జరగలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో కోటి చిన్న రాజు, దడాల వెంకటరత్నం, చల్లపూడి పట్టాభి రామయ్య, కనిగళ్ళ గణపతి, పువ్వుల వెంకటరమణలు ఉన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలం లో ఉన్న కొబ్బరి ఒలుపు, భవన నిర్మాణ, ఆటో కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, పాఠశాల శానిటేషన్ వర్కర్స్, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ జులై 9న తలపెట్టిన దేశవ్య సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. అయినవిల్లి మండలం ప్రజాసంఘాల ముఖ్య నాయకులు సమావేశం ముక్తేశ్వరంలో జరిగింది ఈ సమావేశానికి ప్రతినిధిగా జి.దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారని దీన్ని ప్రతి కార్మికుడు వ్యతిరేకించాలన్నారు. లేకుంటే కార్మిక వర్గానికి మనుగడ ఉండదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిదినాన్ని 10 గంటల వరకు పెంచడం బాధాకరమని అన్నారు కార్మిక వర్గా శ్రమను పెట్టుబడిదారు వర్గానికి ధరా దత్తం చేయడం కోసం ఇటువంటి నిర్ణయాలు చేస్తున్నారని మండిపడ్డారు .రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంవత్సరం కాలం గడిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ మంగాయమ్మ, కె.వెంకటలక్ష్మి, నేదునూరి లావరాజు, సుబ్బలక్ష్మి, నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో కరపత్రం ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సార్వత్రిక సమ్మెకు సన్నద్ధమవుతున్న కార్మికులు

ముమ్మిడివరం: కేంద్ర, రాష్ట్రాలు అవలంబిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు ముమ్మిడివరం కార్మిక, ట్రేడ్ యూనియన్ సంఘాలు సన్నాహక చర్యలలో నిమగ్నమయ్యాయి. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సోమవారం వ్యవసాయ, కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు సమ్మెకు అవసరమైన జెండాలు, ఫ్ల కార్డులు, ఫ్లెక్సీ బ్యానర్‌లను సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు. సమ్మెకు వ్యాపార, వర్తక వాణిజ్య సంస్థలు, ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు కార్పొరేట్ కళాశాలలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛందంగా మూసి వేసి మద్దతు తెలపాలని కార్మిక, ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, దొమ్మేటి వీర రాఘవులు, లక్ష్మణ్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రోటరీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు రోటరీ క్లబ్ ఎన్నిక సోమవారం స్థానిక రోటరీ క్లబ్ లో జరిగింది. నూతన అధ్యక్షుడుగా సోమిశెట్టి ఆంజనేయులు, కార్యదర్శిగా నామన షణ్ము ఖేశ్వరరావు, కోశాధికారిగా చిట్టినీడి లక్ష్మణ రావుతోపాటు మరో 11 మంది తో నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.సత్యనా రాయణ(టిక్కు) పాల్గొని నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గన్నాబత్తుల సత్యవతి, సభ్యులు కాసు శ్రీనివాస్, దార్ల పెదబాబు, గోదాశి సోమరాజు, ఏడిద కవీంద్ర, డాక్టర్ బసవ వరహాలు, కసుకుర్తి రామకృష్ణ, మొహిద్దిన్ కిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన నూతన రాజోలు రోటరీ కార్యవర్గం

కాలేయ మార్పిడికి రూ.10 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

సిఎం సహాయ నిధి ద్వారా కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్) కోసం మంజూరైన రూ.10 లక్షల ఎల్ఒసి చెక్కును మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధితుని కు సోమవారం అందజేశారు. రామచంద్రపురం నియోజవర్గం ఉట్రుమిల్లి గ్రామానికి చెందిన గాదంశెట్టి లక్ష్మీనారాయణ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. తన ప్రాణాలు కాపాడాలంటూ మంత్రి సుభాష్ ను కలిసి అభ్యర్థించారు. బాధితుని సమస్య పట్ల స్పందించిన మంత్రి సిఎం సహాయ నిధికి సిఫారసు చేశారు. మంత్రి సుభాష్ సిఫారసు మేరకు మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఒసి)ను సోమవారం అందించారు. రూ. 10 లక్షల చెక్కును అందించిన మంత్రి సుభాష్‌కు, సిఎం చంద్రబాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం ఉచ్చిలి, వెలిచేరు గ్రామాలలో పర్యటించారు గ్రామాలలో ఎక్కడ నీరు నిలవ లేకుండా ఎప్పటికప్పుడు డ్రెయినేజీ రోడ్డుపక్క గుంతలు శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆత్రేయపురం పిహెచ్‌సి సందర్శించి ల్యాబ్ లో రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి డెంగీ కేసులు నమోదైన ప్రదేశాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు ఆ పరిసరాలన్నీ పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే గత ఐదు సంవత్సరాల నుండి జిల్లాలోని మలేరియా కేసులు నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు. రావులపాలెం మండలం ఊబలంక , ఎస్ యానం లో రెండు కేసులు నమోదయ్యాయని అవి కూడా కూడా వారు వేరే ప్రదేశానికి వెళ్లి రావడం వల్ల వారికి మలేరియా వచ్చిందన్నారు. డెంగీ మాసోత్సవాలు భాగంగా జిల్లాలోని 22 మండలాల గ్రామాలలో పిహెచ్‌సి సిబ్బంది గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్.నాగరాజు, సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

పిజిఆర్ఎస్‌లో 290 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సుమారుగా 290 అర్జీలను అధికారులు స్వీకరించారు ఈ సందర్భంగా జెసి టి.నిషాంతి మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పట్ల సత్వరమే స్పందించి తగు పరిష్కార మార్గాలు నూటికి నూరు శాతం సంతృప్తి కరంగా అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారులు తమ సమస్యలను ప్రభుత్వ సంబంధిత అధికారులకు తెలియజేసి వాటికి పరిష్కారం పొందడానికి ఉపయోగపడే వేదికను సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. గడువు దాటిన అర్జీలు లేకుండా ఒకసారి సమర్పించిన అర్జీ మరలా పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదులను ఆన్లైన్లో యాప్ల ద్వారా ఫిర్యాదులు దాఖలు చేసే సౌకర్యం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సేవలు అందిస్తున్న తీరును అర్జీదారులను ఎప్పటికప్పుడు ఐవిఆర్ఎస్ ద్వారా సంతృప్తి స్థాయిలను సేకరిస్తోందన్నారు. ప్రతి అర్జీని నూటికి నూరు శాతం అర్జీదారుడు సంతృప్తి లక్ష్యంగా పరిష్క రించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు విద్యుత్తు సమస్యలు, రోడ్లు, నెట్ సంఫరా మొదలైన అనేక రకాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చునన్నారు సమస్యలను పరిష్కరించు కోవడానికి ప్రభుత్వం అం దించే ఒక మార్గమన్నారు. తమ ఫిర్యాదు స్థితిని ఆన్లైన్లో లేదా1100 కాల్ సెంటర్ ద్వారా తెలుసు కోవచ్చున న్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఒ రాజకు మారి, డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎం హెచ్ఒఎం.దుర్గారావు దొర, డిఎఫ్ఒ ఎంవి.ప్రసాద రావు, ఎస్‌డిసి ఇ.కృష్ణమూర్తి, డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, డిఎస్ఒ ఎ.ఉదయభాస్కర్, డిపిఒ శాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జెసి టి.నిషాంతి

ఏటిగట్లను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోదావరిలో వరద నీటి ఉధృతి పెరగ డంతో బలహీనంగా ఉన్న ఏటిగట్లను రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల సోమవారం పరిశీలించారు. కోటిపల్లి, సుందరపల్లి గోదావరి గట్టు మధ్యలో కుమ్మరి సావరం వద్ద బలహీన ఏటిగట్టును పరిశీలించి అక్కడ ఇసుక బస్తాలతో గోదావరి హెడ్‌వర్క్స్ సిబ్బంది ఏటిగట్టును పటిష్టపరిచారు. అదేవిధంగా నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె మండల రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆమె వెంట కె.గంగవరం తహశీల్దార్, గోదావరి హెడ్ వర్క్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


ఇసుక బస్తాలతో బలపరిచిన సుందరపల్లి ఏటిగట్లు

వరద ప్రవాహంపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్రేయపురం: ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద నీరు రావడంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెం కట రామన్, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవ హిస్తే అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పటికీ, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేం దుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌర సరఫరా, వైద్య ఆరోగ్య శాఖలు తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సంధిపూడిలో స్వచ్ఛతపై ర్యాలీ

స్వచ్ఛభారత్‌కు ఒఎన్‌జిసి సహకారం

ప్రజాశక్తి - ఆలమూరు

కేంద్రం పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ లక్ష్యంగా ఒఎన్‌జిసి సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆసంస్థ ప్రతినిధులు కె.శ్రీకృష్ణ, బి.శివకుమార్ అన్నారు. సంధిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ తోట భవానీ అధ్యక్షతన స్వచ్ఛ భారత్- స్వచ్ఛత సేవ అనేక కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పారిశుధ్య కల్పనకు ఒఎన్‌జిసి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో తడిచెత్త, పొడిచెత్తను వేరే చేసేందుకు తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ హితం కోసం ఎంపిటిసి సభ్యుడు తోలేటి సంతోషి, కూటమి నేతలు దొడ్డా సుబ్బారావు, నల్లా వెంకన్న, తోట వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గ్రామస్తులకు చేతి జ్యూట్ సంచులను ఒఎన్‌జిసి ప్రతినిధులు పంపిణీ చేశారు. అలాగే రావులపాలెంకు చెందిన చిరంజీవి కళాజాత బృందం ప్రదర్శించిన స్వచ్ఛ భారత్ బుర్రకథ ఆకట్టుకుంది. కార్యక్రమంలో సూరపురెడ్డి పట్టాభి రామయ్య, సిద్దిరెడ్డి వెంకటేష్, గ్రామ కారదర్శి ఎస్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.. మండలంలోని సుమారు చమురు అన్వేషణ బావులు ఉన్నా మెజారిటీ గ్రామాలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందారు. గ్రామాభివద్ధికి రూ.12 లక్షలు నిధులు ఇస్తామన్న హామీ ఇప్పటి వరకూ నెరవేర్చలేదన్నారు. గ్రామాభివృద్ధికి నిధుల కేటాయింపుపై ఒఎన్‌జిసి ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలని గ్రామస్తులు డిమాండు చేశారు.

ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం(అవుట్ సోర్సింగ్)ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నగర పంచాయతి కార్యాలయం పరిధిలోని జాతీయ రహదారి 216పై సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నా లో మానవ హారం నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపి హరీష్ మాధుర్ లను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులందరికీ జి.ఒ.నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని, అన్ని పథకాలను తమకు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ, గతంలో 17 రోజుల సమ్మె కాలంలో కార్మికులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం హామీలు చేయాల న్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వంతో దపదఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 13 నుంచి నిరవధిక సమ్మెకు వెను కాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఎస్.అజయ్‌కుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్తిబాబు, జి.రమేష్, కె.గోవింద రాజు, వి.ప్రసాద్, కె.వెంకట శివ, కె. శరత్ తదితరులతో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మానవహారం

ఘనంగా ఎఎంసి చైర్మన్ లక్ష్మి పుట్టినరోజు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెనుమాల లక్ష్మి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల జనసేన యువత అధ్యక్షుడు కోరపు ఈశ్వర్ ఆధ్వర్యంలో విలస లెప్రసీ ఆసుపత్రి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. అనంతరం కుష్టు రోగులకు మధ్యాహ్న భోజనం, బ్రెడ్, పండ్లు ఎనర్జీ డ్రింక్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కుష్టు రోగులలో మనోధైర్యం కల్పిం చాలనే లక్ష్యంతో వారి మధ్య పుట్టినరోజు నిర్వహించకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. నగరం వ్యవ సాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఎంఎల్ఎ గిడ్డి సత్య నారాయణ కేకు కట్ చేయించి పెనుమాల లక్ష్మికి శాలువా కప్పి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గిడ్డి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలందిస్తూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజ్వీ, బోనం బాబు, పెదపట్నంలంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్, పెన్నమరెడ్డి నాయుడు, మైపాల తాతాజీ, నియోజవర్గ నాయ కులు కూటమి నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అభిమానులు పాల్గొని చైర్మన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఎఎంసి చైర్మన్ పెనుమాల లక్ష్మికి జ్ఞాపిక అందిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

కార్టూ'నిజం'



అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అంగన్‌వాడీ కేంద్రాల కేంద్రాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపీ హరీష్ మాదుర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ఏరియా నందు అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ ఎం.నిహారిక అధ్యక్షతన మిషన్ శక్తి కార్యక్రమం జరిగి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపి హరీష్ మాధుర్ చేతులు మీదుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 84 అంగన్ వాడీ కేంద్రాలకు టీవీలను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ అంగన్ వాడీ బాలబాలికలకు దృశ్య, శ్రావణ మాధ్యమల ద్వారా స్వల్ప కాలంలో దీర్ఘ కాలిక ప్రయోజనాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మిషన్ శక్తి దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్,గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, ఐసిడిఎస్ ముమ్మిడివరం పర్యవేక్షకులు సిహెచ్.పల్లవి,టిడిపి నాయకులు, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు టీవీలు అందజేస్తున్న ఎంఎల్ఎ, ఎంపీ

ప్రమాదాలు అరికట్టేందుకు మాక్‌డ్రిల్ దోహదం

ప్రజాశక్తి - రావులపాలెం

పరిశ్రమలో అనూహ్య రీతిలో జరిగే ప్రమాదాలు అరికట్టేందుకు మాక్ డ్రిల్ కార్మికులకు ఎంతగానో దోహదపడుతుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధి ఈతకోట ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ యూనిట్-2 లో ప్లాంట్ హెడ్ పార్వతీ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ కార్మికుడికి అవగాహన కలిగి ఉండడం వలన అనూహ్య రీతిలో ఉత్పన్నమయ్యే పలు ప్రమాదాలు అరికట్టడమే కాకుండా ఎటువంటి హానిజరుగకుండా ఉండేందుకు మాక్ డ్రిల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మాక్ డ్రిల్ లో ఉపయోగించిన ఫైర్ ఎక్విప్ మెంట్ మాక్‌డ్రిల్ చేసిన విధానాన్ని ప్రసంశించి విలువైన సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్, కాంట్రాక్టు క్యాజువల్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్‌లో మాక్ డ్రిల్ పరిశీలిస్తున్న కె.రాంబాబు

శాకాంబరి అలంకరణలో చింతలూరు నూకాంబిక

ప్రజాశక్తి - ఆలమూరు

ఆషాడ మాసం సందర్భంగా చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారికీ సోమవారం శాకాంబరీ అలంకరణ చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇఒఉండవల్లి వీర్రాజు చౌదరి మాట్లాడుతూ చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూకాంబిక అమ్మవారి ఆలయ అభివద్ధి కోసం విరాళాలు అందిస్తున్న వారిని అభినందించారు.

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు

ప్రజాశక్తి - రావులపాలెం

అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం గోపాలపురం హైవేపై నిఘా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో విజిలెన్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు నరసాపురం నుంచి రావులపాలెం వైపు వస్తున్న మినీ వ్యాన్ ను తనిఖీ చేశారు ఈ వ్యాన్లో 60 బస్తాలు, మొత్తం 3 టన్నుల బియ్యం ఉండటాన్ని గుర్తించారు. ఈ బియ్యాన్ని సరైన ఆధారాలేకుండా అక్రమంగా తరలిస్తున్న కారణంగా అధికారులు వ్యాన్ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్తో పాటు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి అప్పగించారు. తనిఖీల్లో విజిలెన్స్ సిఐ మధుబాబు, డిసిటిఒ నవీన్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డిటి పి.వెంకటేశ్వరరావు, వి ఆర్ఓ వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.22,590 నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. **జగ్గంపేట:** మండలంలోని మన్యంవారిపాలెం శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ రఘునాథరావు, సిబ్బంది దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వైఆర్కె. శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని తాడిమల్ల శివారు బోనం రామకృష్ణకు చెందిన కొబ్బరి తోటలో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందాడని సమిశ్రగూడెం ఎస్ఐ ఎల్.బాలాజీసుందర్రావు తెలిపారు. సోమవారం ఉదయం తోటలో కూలీలు పనిచేస్తుండగా చెట్టుకు వేలాడుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారన్నారు. వెంటనే వారు అధికారులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. విఆర్ఓ కె.గంగాజలం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఉరి వేసుకున్న వ్యక్తి వయస్సు 50ఏళ్లు ఉండొచ్చని తెలిపారు. నిక్కర్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతి చెంది వారం రోజులు కావొచ్చన్నారు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -కొవ్వూరు

పట్టణంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తలను అరెస్టు చేశామని పౌర సరఫరాల శాఖ డిటి టి.సునీత తెలిపారు. కొవూరు టోల్ గేట్ సమీపంలో మూడు బైకులపై అక్రమంగా తరలిస్తున్న 500 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిత్యవసర సరుకుల నియంత్రణ చట్టం 6ఎ కింద కేసు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న మూడు బైకులను పట్టణ పోలీసులకు అప్పగించామన్నారు. రేషన్ బియ్యం కొనుగోలు చేసినా, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి - రామచంద్రపురం

అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని వద్దని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు. సోమవారం రామచంద్రపురం ఆర్డిఒ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్జీదారుల నుంచి 6 అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందని ఎంతో ఆశతో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా అర్జీదారుడు సంతృప్తి కొలమానంగా పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని అధికారులను హెచ్చరించారు. మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కింది స్థాయి అధికారులు సిబ్బంది నుంచి స్పష్టమైన సమాచారం తీసుకొని సమస్యలను పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచవలసిన బాధ్యత అధికారులు పనిచేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని, అర్జీల పరిష్కా రంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమ ంలో ఆర్డిఒ దేవరకొండ అఖిల, కార్యాలయ పరిపాల నాధికారి బివిఎస్.భాస్కరరావు, డివి జన్ స్థాయిఅధికారులు, డిఎల్డిఒ విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు వినతి

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టర్ మహేష్కుమార్కు పిడిఎస్యు విద్యార్థి సంఘం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐటిఐ, డిగ్రీ, బిఫార్మసీ, ఇంజినీరింగ్ కాలేజీల్లో చదువుతున్న ఎస్సి, ఎస్టి, బిసి, ఒసి ఇతర పేద విద్యార్థులు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రూ.3,480 కోట్లు బకాయి ఉన్నా విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేశారన్నారు. అదే దారిలో నడుస్తూ నేటి కూటమి ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్యాయం చేస్తోందన్నారు.సంవత్సరం గడుస్తున్నా ఫీజు రీయింబర్స్మెంట్పై సమీక్ష జరపకుండా, ఇంజినీరింగ్ యాజమాన్యాలు విద్యార్థుల హాల్టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా బెదిరిస్తు న్నాయని, ఫీజులు చెల్లించకపోతే ఎగ్జామ్స్కు అనుమతించడంలేదని ఆరోపించారు. పెండింగ్లో ఉన్న రూ.6,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని, జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ పథకాన్ని అమలు చేయాలని, జిఒ 77ని రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ను అమలు చేయాలని అన్ని అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ను అమలు చేయాలని, స్కాలర్షిప్ నేరుగా విద్యార్థి అకౌంట్లో, రీయింబర్స్మెంట్ కాలేజీ అకౌంట్లో జమ చేయాలని, విద్యార్థుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని పిడిఎస్యు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ నాయకులు ఎం.కిరణ్ సంజయ్, బి.లక్ష్మీ నారాయణ, ఎం. వసంత్, మణిదీప్, పి.ఈశ్వర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు నిర్వహణ ప్రజారోగ్యానికి కీలకం

డంపింగ్ యార్డ్ నిర్వహణ అనేది పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్యా నికి అత్యంత కీలకమైన అంశమని కలెక్టర్ మహేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ అధికారులతో కలిసి సోమవారం ఎన్నో ఏళ్లగా సేకరిం చబడిన చెత్తను, డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. సమర్థవం తమైన నిర్వహణ లేకపోతే డంపింగ్ యార్డులు తీవ్రమైన సమస్యలు సృష్టించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన వివరించారు. పేరుకు పోయిన చెత్తను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి ఆ చెత్త నుంచి మట్టి, ప్లాస్టిక్, ఇతరాలు వేరు చేసే ప్రాసెసింగ్ పరికరాన్ని పరిశీలించి వేరు చేసే ఏజెన్సీ అయిన తరుణి ఏజెన్సీస్ కాంట్రాక్టర్ తో 22,500 టన్నుల చెత్త త్వరగా ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘం లో ప్రతిరోజు ఎంతమేర చెత్తసేకరణ జరుగుతుంది అనే విషయాలు మున్సిపల్ కమిషనర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వహణను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ వసతి గృహ అధికారులు, తహశీల్దార్ బి.మృత్యుంజ యరావు, తదితరులు పాల్గొన్నారు

అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్


కిసాన్ డ్రోన్ల పంపిణీ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేటలో కిసాన్ డ్రోన్ల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 80 శాతం రాయితీతో అందిస్తున్న కిసాన్ డ్రోన్స్ను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు రైతులకు పంపిణీ చేశారు. మండపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించడానికి రైతులు సమిష్టిగా డ్రోన్లను ఉపయోగించాలన్నారు. కిసాన్ డ్రోన్లు ఉపయోగించటం ద్వారా రైతులు సమయం, ఖర్చు ఆదా చేయవచ్చు అన్నారు. పెద్ద పొలాలకు డ్రోన్ల వాడకం ఉపయోగకరంగా ఉంటుందని, తక్కువ సమయంలో ఎక్కువ భూమిని ఈ డ్రోన్లు పిచికారీ చెయ్యగలవన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకష్ణ, పెనుమత్స వెంకటవర్మ రాజు, అగ్రికల్చర్ ఎ.ఒ ప్రభాకర్, ఇన్ ఛార్జ్ ఎ.డి రమేష్ కుమార్, తదితర్లు పాల్గొన్నారు.


కళావెంట్రావు జయంతిలో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి, కుటుంబ సభ్యులు

కోనసీమ అభివృద్ధిలో కళా వెంకట్రావు కృషి మరువలేనిది

ప్రజాశక్తి - రావులపాలెం

కోనసీమ అభివృద్ధిలో మాజీ ఎంఎల్ఎ కళా వెంట్రావు కృషి మరువలేనిదని జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, కొత్తపేట నియోజకవర్గ తొలి ఎంఎల్ఎ కళా వెంకట్రావు 125వ జయంతికి ముఖ్యఅతిథులగా చిర్ల జగ్గిరెడ్డి,కళావెంట్రావు మనవళ్లు, మునిమనవళ్లు కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం రావులపాలెం జడ్పిటిసి సభ్యుడు కుడిపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీనియర్ లాయర్ వేణు, సఖినేటివాకుల రాజు వెలగల సత్తిరెడ్డి కొట్టు సత్యనారాయణ బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం సఖినేటిపల్లి మండలంలో జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. . కూటమి ప్రభుత్వమే ఏర్పడి ఏడాదికి ప్రజలకు ఈ ప్రభుత్వంపై అవిశ్వాసం పెరిగింది అన్నారు. అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి కూటమి ప్రభుత్వంలో ప్రజలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలు తగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సూర్యారావు, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్, రాజోలు, మలికిపురం జడ్పిటిసి సభ్యులు మట్టా శైలజ, బల్ల ప్రసన్న కుమారి, మండల, గ్రామ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

మురుగునీరు తరలింపునకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక సిహెచ్సిలో చిన్నపాటి వర్షానికి రోజుల తరబడి నిల్వ ఉంటున్న మురుగునీరును గ్రామ పంచాయతీ డ్రెయినేజీ తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్చార్జి డిఎల్పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ఆయన సోమవారం స్థానిక సిహెచ్సి యొక్క డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. ఆస్పత్రులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను సూపరింటెండెంట్ ఎం.శివశంకర్ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎఇ పి.పద్మ, సర్పంచ్ నేలపూడి లావణ్య, కార్యదర్శి కృష్ణ, మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావుతో పరిశీలనలో ఉన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో మురుగునీరు తరలించేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అయితే ఈ డ్రైనేజీ వ్యవస్థను అండర్ గ్రౌండ్ వ్యవస్థగా మార్చేందుకు శాశ్వత నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎఇతో ఆయన అన్నారు. అలాగే సంబంధిత డ్రైన్ కోసం ఎస్టిమేట్ తయారు చేయాలని ఆయన సూచించారు. దీంతో ఆస్పత్రిలో వచ్చే వ్యర్థాలను చెత్తకుండీలలో మాత్రమే వేసి నిండిన వెంటనే ఒకేసారి తరలించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఎంపిడిఒ ఆదేశించారు.

సత్యనారాయణ ఎంపిక అభినందనీయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అభినందన సభలో మాట్లాడుతున్న జడ్పిటిసి సభ్యుడు

వైసిపి నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా తొలిసారిగా ఎస్సి సామాజిక వర్గానికి చెందిన గూటం సత్యనారాయణ ను ఎంపిక చేయడం అభినందనీ యమని జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ అన్నారు. సోమవారం. అంగర వైసిపి కార్యాలయం వద్ద మండల కమిటీ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, పలివెల మధు, వాసంశెట్టి విష్ణు, వంగా నల్లశ్రీను, ఎం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించేందుకు టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సోమవారం ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: సుపరిపాలన తొలి అడుగులో భాగంగా సోమవారం ని బొబ్బర్లంక గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు బాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకుని ఆ సమాచారాన్ని మై టిడిపి యాప్ నందు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జల్లి రాజుకుమార్, సర్పంచ్ నరాలశెట్టి సుబ్బలక్ష్మి , దాసరి గణేష్, చల్లపూడి నాగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.**ముమ్మిడివరం**: సుపరిపాలనపుఎ తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నగర పంచాయతీ పరిధిలో 4,17, 19 వార్డులలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపీ హరీష్ మాదుర్లు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడాన్ని గుర్తించారు. చేపల మార్కెట్ వద్ద కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని నిధులు మంజూరు చేస్తామని ఎంఎల్ఎ సుబ్బరాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొల్లకోటి దొరబాబు, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, ములపర్తి బాలకష్ణ, దివి మహాలక్ష్మిపిల్లి నాగరాజు, గొల్లపల్లి గోపి, కాకి మాణిక్యం, మెండి కమల , కుడిపూడి మల్లేశ్వరి, అత్తిలి లక్ష్మీ ప్రసన్న, నడింపల్లి శ్రీనివాసరాజు, నీతిపూడి వంశీ, కాశి లాజర్, పాయసం చిన్ని, జగతా తాతలు,రెడ్డి సుధీర్, సానబోయిన సోమయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు స్కిల్ హబ్లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం నిరుద్యోగ యువతి, యువకులకు స్కిల్ హబ్ ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరిశేషు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు నియోజక వర్గ పరిధిలో స్థానిక నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్లో నైపుణ్యత గల ఉపాధ్యాయుల ద్వారా వివిధ పరిశ్రమల్లో డిమాండ్ కోర్సు లకు శిక్షణ నివ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుం దన్నారు. స్కిల్ హబ్ ద్వారా ఆఫీసు అసిస్టెంట్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, మల్టి స్కిల్ టెక్నీషియన్ కోర్సు ల శిక్షణ కు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదివి ఆసక్తి కలిగిన వారు అర్హులన్నారు. వివరాలకు సెల్ నెంబర్.94916 81050 ను సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

యూనిఫాం పంపిణీ చేస్తున్న ఆర్డిఒ శ్రీకర్

విద్యార్థులు కష్టపడి చదివి పోటీతత్వం అలవర్చుకోవాలని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకర్ పేర్కొన్నారు సోమవారం ఆయన అయినవిల్లి శ్రీ నరహరిశెట్టి వెంకట్రావు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల మెటీరియల్ ను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలియజేశారు విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఉచిత యూనిఫాం అందిస్తున్న ప్రిన్సిపల్ దేవరపు శ్రీనివాసరావు, సివిక్స్ లెక్చరర్ బి.సామ్ ఎబెల్, తెలుగు లెక్చరర్ స్వర్ణ కుమారిని అభినందించారు. తహశీల్దార్ విద్యావతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండపేట పరిశీలకులు ఆదిత్యకు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండపేట నియోజకవర్గం వైసిపి పరిశీలకునిగా నియమితులైన కటకం శెట్టి ఆదిత్య కుమార్ ను సోమవారం పలువురు నేతలు మామిడికుదురులో ఆయన స్వగృహంలో కలిసి శాలువా కప్పి సత్కరించి జగన్మోహన్ రెడ్డి చిత్రాన్ని జ్ఞాపికగా అందజేశారు ఈ కార్యక్రమంలో సలాది సతీష్ (ఉప్పలగుప్తం), గుమ్మల సురేష్ (అమలాపురం), గోలకోటి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కూలిన వంతెన వద్ద తాత్కాలిక మార్గానికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

కృష్ణ ప్రభాస్ పేపర్మిల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న డిఇ

మురికి నీటి కాలువపై ఉన్న వంతెన కూలిన స్థానంలో తాత్కాలికంగా ద్విచక్ర వాహనాలపై రైతుల రాకపోకలకు అడ్డంకి లేకుండా ఐరన్ వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు డ్రెయిన్స్ డిఇ పోచారావు అన్నారు. పినపళ్ళ నుండి మండపేట వెళ్లు మురికి నీటి కాలువపై ఉన్న వంతెన కూలడంతో సోమవారం ఆయన డ్రెయిన్స్ జెఇ సుబ్రహ్మణ్యం, చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఈ కాలువపై నూతన వంతెన నిర్మాణం సాధ్యం కాదన్నారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటికే కొంతమేర శిథిలమై ఉన్నా ప్రస్తుత వంతెన భారీ వాహనాల రాకపోకలతో కూలిపోయిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకు వెళ్లినట్లు డిఇ పోచారావు తెలిపారు. ఎంఎల్ఎ స్పందించి రైతులకు ఎటువంటి అడ్డంకి లేకుండా వారి సాగుకు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న శ్రీకష్ణ ప్రభాస్ పేపర్ మిల్లు యాజమాన్యంలో ఒకరైన వల్లూరి వెంకట్రావును రైతుల రాకపోకులకు అనువుగా మార్గం ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరినట్లు డిఇ పోచారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రెయిన్స్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వంతెన అప్రోచ్ మరమ్మతుల్లో లోపించిన పారదర్శకత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన అప్రోచ్ మరమ్మతులలో పారదర్శకత లోపించినట్లు స్థానిక కూటమి నాయకులు సోమవారం పరిశీలించి ఆరోపించారు. బడుగువానిలంక గ్రామ ప్రజలకు రాకపోకల కోసం నిర్మించిన పెద్ద వంతెన దగ్గర వర్షాలు కారణంగా వంతెన దిగువులో పెద్ద గుంతలు ఏర్పడి మడుగుల తయారైందన్నారు. దీంతో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి బడుగువానిలంక నాయకులు తీసుకుని వెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పరిశీలించారు. స్పందించిన ఆయన వెంటనే చెముడులంక సెక్రటరీనీ పిలిపించి 1,2 రోజుల్లో గుంతల్లో అడుగున గ్రావెల్ వేసి పైన చిప్స్ వేసి మార్గానికి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. కానీ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ లేకుండా తూతూ మంత్రంగా పనులు ముగించినట్లు కూటమి నాయకులు అన్నారు. గడిచిన 2 నెలలుగా గుంతలు పట్టించుకోలేదని, ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి వచ్చిన తర్వాత గుంతలకు చర్యలు వచ్చాయని మాజీ డిసి అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటరత్నం, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ కొత్తపల్లి రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీలలిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విశ్వ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అప్రోచ్ పనుల లోపంపై సెక్రెటరీని ఆరా తీస్తున్న కూటమి నాయకులు

ఆర్డిఒకు రైతుల వినతి

ప్రజాశక్తి- మామిడికుదురు

వాడబోది డ్రెయిన్ ద్వారా వస్తున్న ఉప్పు నీటి వల్ల పంటలు నష్టపోతున్నామని డ్రెయిన్ ఆధునీకికరణకు చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని పాశర్లపూడి, పాశర్లపూడిలంక రైతులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అమలాపురం ఆర్డిఒ కె. మాధవికి రైతులు వినతి పత్రం అందజేశారు. ఒయన్జిసి రోడ్ల వల్ల నష్టపోతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు దీనిపై ఒఎన్జిసి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఈ వినతి పత్రం అందించిన రైతు లు కోలా సత్యనారాయణ, వేగి లక్ష్మీనారాయణ, రాయపురెడ్డి శీను, గంధం స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపేట

అమలాపురం రోటరీ క్లబ్ యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో కొత్తపేట విద్యార్థులు జూనియర్ కేటగిరిలో అమ్మాయిల్లో బండారు శ్రావణి, అబ్బాయిల్లో జూనియర్ కేటగిరిలో నల్లా ప్రవీణ్ ప్రథమ స్థానం సాధించినటు డాక్టర్ యోగా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు అర్హులైనట్టు తెలిపారు.

పెరిగిన కూరగాయల ధరలు

ప్రజాశక్తి - అయినవిల్లి

పెరుగుతున్న కూరగాయ ధరలతో సామాన్యులు అల్లాడిపో తున్నారు పది రోజులుగా పెరుగుతున్న ధరలతో మార్కెట్ ధరల బోర్డ్ రేట్లు సాధారణం కంటే రెట్టింపునకు చేరుకున్నాయి. రైతు మార్కెట్లో కేజీ రూ.40 గా విక్రయించబడుతున్న టమాటా ధర రిటైల్ మార్కెట్లో రూ.50 నుంచి రూ. 60 పలుకుతోంది. పచ్చిమిర్చి కేజీ రూ.50, కాకరకాయ రూ. 50, బెండరూ.40, వంకాయ రూ.35, బీరకాయ రూ. 60, క్యారెట్ రూ. 60, బంగాళదుంపలు రూ.40, ఉల్లిపాయలు రూ.35 ఉంది. ఇవన్నీ హెరిల్ సేల్ షాపుల్లో ధరలు అయితే, రిటైల్ మార్కెట్లో ఇంతకు మించి ఉన్నాయి. ధరల తగ్గింపునకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదానానికి కాకినాడకు చెందిన ఫైండా భీమేశ్వరరావు దంపతులు సోమవారం రూ.50,001 విరాళాన్ని అందజేశారు. అలాగే పెద్దాపురం పట్టణానికి చెందిన చలపాక రామకృష్ణ రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు వారు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా ఎంఆర్పిఎస్ దినోత్సవం


కొత్తపేటలో ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎంఆర్ పి ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఎంఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లాలో పలుచోట్ల నాయకులు ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

కొత్తపేట: మందకష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని కొత్తపేట మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కముజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీను, వీళ్ళ మారుతి, మిద్దె ఆదినారాయణ ,గుబ్బల మూర్తి కడలి బీమా తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: మామిడి కుదురు బస్టాండ్ సెంటర్లో ఎంఆర్పిఎస్ పతాకాన్ని మాజీ జడ్పీ ఛైర్మన్ నామన రాంబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నూటుకుర్తి సత్యనారాయణ, చేట్ల సత్యనారాయణ, మంద గాంధీ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** కపిలేశ్వరపురం గ్రామంలో ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం మాదిగ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దళిత నాయకులు మల్లెపూడి శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలివెల వెంకటరావు, ముమ్మడివరపు పెద్ద సత్యం పలివెల సత్యనారాయణ, రాయి నాని, మల్లెపూడి నాగరాజు, వెలగల సోమరాజు, ముమ్మిడివరపు చినసత్యం తదితరులు, పాల్గొన్నారు. **ఆత్రేయపురం**: ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం మండలంలోని గ్రామాలలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని, మంద కృష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలను ఉప్పలగుప్తంలో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎంఆర్పిఎస్ స్థూపం వద్ద ఎంఆర్పిఎస్ పతాకాన్ని నాయకుడు తొత్తరమూడి నరసింహారావు ఆవిష్కరించారు. అలాగే మందకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ ను ఎంఎల్సి బొమ్మి ఇజ్రాయిల్ కట్ చేశారు. మండలంలోని ప్రముఖులను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, మాజీ జడ్పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, నాయకులు రవణం మధు,చీకట్ల కిషోర్, చిక్కం సూర్య మోహన్,నాగులపల్లి పాపారావు, చిక్కం పెద్దబ్బులు తదితరులు పాల్గొన్నారు.


ఉప్పలగుప్తంలో ఎంఎల్సి ఇజ్రాయిల్ను సత్కారిస్తున్న నాయకులు

పాస్పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్, డైరీఫాం సెంటర్, సాంబమూర్తి నగర్, ఇందిరా కాలనీ, డోర్ నెం. 16-42-62 కాపురస్తులు కూంద్రపు అప్పన్న గారి కుమారుడు కూంద్రపు జానకి అచ్చుత శివ సత్యన్నారాయణ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్పోర్టు నెం. **B5397309,** తేది. 16-05-2001 కలది నేను 30-6-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి భానుగుడి జంక్షన్లో గల జిరాక్స్ షాపునకు నా యొక్క ఒరిజినల్ పాస్పోర్టు తీసుకుని మోటార్ సైకిల్పై వెళ్ళుచుండగా నా యొక్క పాస్పోర్టు పడిపోయినది. వెనుకకు వచ్చి ఎంత వెతికిన దొరకలేదు. కావున ఈ పాస్పోర్టు దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కూంద్రపు జానకి అచ్చుత శివ సత్యన్నారాయణ
డోర్ నెం. 16-42-62, సాంబమూర్తి నగర్
ఇందిరా కాలనీ, కాకినాడ అర్బన్
సెల్: 9989102425

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 88/2019 in O.S. No. 633/2012

Between:
పడమటి సత్యనారాయణ చౌదరి ...DHr
AND
గున్నం వెంకట మోహన్, S/o. ఆదినారాయణ మూర్తి, హిందూ, 46 సంllలు, డో.నెం. 79-13-14, శ్యామల నగర్; రాజమహేంద్రవరం, తూllగోllజిల్లా. ...JDr

పై నెంబరు E.P. లో JDr అయిన మీకు పై కోర్టు వారి ద్వారా పోస్టులు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున **దిి. 21-7-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

రామచంద్రపురం **డి.జగదీశ్వర్లు**
04-7-25 అడ్వకేటు, రామచంద్రపురం